


నేటి దినపత్రిక **సూర్య** www.suryaa.com

**19** వ వసంతంలోకి ...

ఎన్టీఆర్ కృష్ణా

గురువారం 29 జనవరి 2026 పేజీలు 8


# గో వ్యధను తీర్చే నాథుడే లేడా..?



- చట్టాల కాగితాల మధ్య మూగజీవుల ఆర్తనాదం
- జీతాలకే జాబులు.. బాధ్యతలకు దూరం...
- తిరువూరులో నివాస ప్రాంతాల్లో యదేచ్ఛగా అక్రమ గోవధ తీవ్ర విమర్శలు

(విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్)

గోమాతకు రాజ్యాంగ పరిరక్షణ ఉందని, గోవధ నిషేధ చట్టాలు అమల్లో ఉన్నాయని ప్రభుత్వాలు గొప్పగా చెబుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. చట్టాలు కేవలం పేపర్లకే పరిమితమవుతున్నాయా..? మూగజీవాల ఆర్తనాదాన్ని వినే నాథుడే లేడా..? అన్న ప్రశ్నలు ఇప్పుడు సామాన్య ప్రజల నుంచి మేధావుల వరకూ పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. తిరువూరులోని ఒక వెంచర్ ప్రాంతంలో నివాస గృహాల మధ్యే అక్రమ గోవధశాల యదేచ్ఛగా కొనసాగుతుండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. అటువంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టాల్సిన యంత్రాంగం మాత్రం మౌనంగా, నిర్వీర్యంగా మారిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నివాస ప్రాంతాల్లోనే అక్రమ గోవధ ప్రజల ఆరోగ్యానికీ ముప్పు**

తిరువూరులో జనసాంద్రత ఉన్న నివాస ప్రాంతాల్లోనే గోవుల అక్రమ వధ జరుగుతోందన్న సమాచారం కలకలం రేపుతోంది. గోవధ కేవలం మూగజీవాలపై జరుగుతున్న అమానుష చర్యగా మాత్రమే కాకుండా, ప్రజారోగ్యానికి పర్యావరణానికి సామాజిక విలువలకు తీవ్రమైన ముప్పుగా మారుతోంది. వధశాలల నుంచి వెలువడే దుర్వాసనలు, రక్తం, మలినాలు భూగర్భ జలాలను కలుషితం చేస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో పరిసర ప్రాంత ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**గోవధ నిషేధ చట్టాలు అమల్లో ఉన్నాయా..? లేక కాగితాలకేనా..?**

రాష్ట్ర స్థాయిలో గోవధను నిషేధించే కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయి. అయితే తిరువూరులో జరుగుతున్న ఘటనలు చూస్తే చట్టాలు అమల్లో ఉన్నాయా..? లేక అవి కేవలం ఫైళ్లలోనే ఉన్నాయా..? అన్న అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి. చట్టాల అమలుకు బాధ్యులైన అధికారులు తనిఖీలకు దూరంగా ఉండటం, నిర్లక్ష్య వైఖరి మిగతా 2లో

---

సాగు ఖర్చులకు అనుగుణంగా

# పంట రుణాలు మంజూరు చేయండి

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతులకు చేరువ చేయండి.. : జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ**



**విజయవాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో వివిధ పంటలు సాగు చేస్తున్న రైతులకు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాల మంజూరుకు మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనల్లో రైతులు కీలక భాగస్వామ్యం అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ (కెడిసిసి) ఎన్టీఆర్ జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ సమావేశం బుధవారం కలెక్టరేట్ లోని ఎవిఎస్రెడ్డి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు, ప్రగతిశీల రైతులు, బ్యాంకర్లు తదితరులు హాజరయ్యారు. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ పంటలకు మిగతా 2లో...

---

వెంకటేశ్వర స్వామి వారి

# బకాయిలకు పంగనామాలు..?

- అయినా ఆలయ చైర్మన్ పదవి కోసం హంగులు ఆర్భటాలు
- పలు రకాల కేసులు ఉన్న వ్యక్తికి చైర్మన్ పదవిపై పలు విమర్శలు




వివరాలు 2లో...

---

ఎస్సీ కార్పొరేషన్ వడ్డీ మాఫీ అవకాశాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్ కులముల సేవ సహకార సంఘ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంఎం నాయక్**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఎస్సీ కార్పొరేషన్ నుంచి రుణాలు పొందిన నిరుపేద ఎస్సీ లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వడ్డీ మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని రాష్ట్ర ప్రభుత్వ సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ షెడ్యూల్ కులముల సేవ సహకార సంఘ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంఎం నాయక్ కోరారు. బుధవారం సాయంత్రం ఆయన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి కలెక్టరేట్లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో భూమి కొనుగోలు మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## గో వ్యధను తీర్చే నాథుడే లేడా..?

అవలంబించటం వల్లే అక్రమ వధకారులకు ధైర్యం పెరుగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**జీతాలకే జాబులు.. బాధ్యతలు మరిచిన అధికారులు..?**

ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న కొందరు ఉద్యోగులు జీతాలు తీసుకుంటున్నా బాధ్యతలు నిర్వర్తించడంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. అక్రమ వధశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తనిఖీలు చేయడం లేదు. ఫిర్యాదులను పట్టించుకోవడం లేదనీ ప్రజల ఆవేదనను పట్టించుకోకుండా మౌనం వహిస్తున్నారనీ దీంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తమవుతోంది.

**తనిఖీల్లో నిర్లక్ష్యం..**

అక్రమ వధకారులకు అండగా మారిన వ్యవస్థ..? ప్రజల ఆరోగ్యం, మూగజీవాల సంరక్షణ బాధ్యత వహించాల్సిన యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అక్రమ వధకారులకు అండ లభిస్తుందన్న అనుమానాలు బలపడుతున్నాయి. చట్టాలు ఉన్నా అమలు కరువవ్వడంతో అక్రమ వధకారులకు ధైర్యం పెరుగుతోంది. వ్యవస్థపై ప్రజల విశ్వాసం క్షీణిస్తోంది. ఇదే పరిస్థితి కొనసాగితే చట్టాలపై నమ్మకం పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

**మూగజీవాల ఆర్తనాదండ మౌనంగా సమాజం..?**

**"గో వ్యధను తీర్చే నాథుడే లేడా..?"**

మూగజీవాల వ్యధను చూస్తూ సమాజం మౌనంగా ఉండగలదా..? చట్టాల అమలుకు బాధ్యులైన అధికారులు ఇప్పటికైనా స్పందించరా ఈ ప్రశ్నలు ఇప్పుడు తిరువూరు ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చకు వస్తున్నాయి. ఇది కేవలం ఒక వర్గానికి సంబంధించిన సమస్య కాదు. సమాజం మొత్తం స్పందించాల్సిన అంశంగా మారింది.

**కఠిన చర్యలు తీసుకోవాలి**

తిరువూరులో అక్రమంగా కొనసాగుతున్న గో వధశాలలను తక్షణమే మూసివేయాలని, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి అక్రమ వధశాలలను సీజ్ చేసి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని లేకపోతే ప్రజా ఉద్యమాలు ఉధృతం అయ్యే అవకాశముందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

**చట్టాల అమలే నిజమైన గోరక్షణ**

గోవధ నిషేధంపై ప్రకటనలు చేయడం కాదనీ, క్షేత్రస్థాయిలో అమలు చేయడమే నిజమైన గోరక్షణ అని మూగజీవాల ప్రాణాలకు విలువ లేకపోతే మన సమాజ విలువలకూ అర్థం ఉండదని మానవత్వమే ప్రశ్నార్థకంగా మారుతుందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ప్రశ్న ఒక్కటే.. గో వ్యధను తీర్చే నాథుడే లేడా..?

## ఎస్సీ కార్పొరేషన్ వడ్డీ మాఫీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



పథకం లబ్ధిదారులు, నేషనల్ షెడ్యూల్డ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్,పథకాల లబ్ధిదారులతో సమావేశమై రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వడ్డీ మాఫీ సద్వినియోగంపై అవగాహన కల్పించారు. లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ 201516 నుండి 201819 మధ్య కాలంలో ఎన్ ఎస్ ఎఫ్ డి సి, ఎన్ ఎస్ కేఎఫ్డిసి పథకాల ద్వారా రుణాలు పొందిన నిరుపేద ఎస్సీ లబ్ధిదారులు, 2025 డిసెంబర్ 31వ తేదీ నుంచి 2026 ఏప్రిల్ 30వ తేదీ వరకు రుణం మొత్తం చెల్లించిన వారికి వడ్డీ మాఫీ చేయబడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తీసుకున్న రుణానికి వడ్డీ కాకుండా అసలు మాత్రమే చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అవకాశం కల్పించిందని,ఇది ఎంతో లబ్ధి చేకూరుతుందని, సద్వినియం చేసుకోవాలన్నారు.దీనివల్ల సిబిల్ స్కోర్ కూడా మెరుగవుతుందని, భవిష్యత్తులో రుణాలు పొందడానికి ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన మగినం స్వతంత్రరావు 201819 కాలానికి సంబంధించిన ట్రాక్టర్ రుణం రూ.2.50 లక్షలు వన్ టైం సెటిల్మెంట్ ద్వారా కార్పొరేషన్ కార్యాలయంలో చెల్లించగా లబ్ధిదారున్ని వారు ప్రత్యేకంగా అభినందించారు.సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కృష్ణవేణి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.రమేష్, సోషల్ వెల్ఫేర్ డిడి సాహిత్ బాబు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, ఎస్సీ కార్పొరేషన్ ఈవో సెల్వి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి వారి బకాయిలకు పంగనామాల..?







**అయినా ఆలయ చైర్మన్ పదవి కోసం హంగులు ఆర్భటాలు**

**పలు రకాల కేసులు ఉన్న వ్యక్తికి చైర్మన్ పదవి పై పలు విమర్శలు**



**జగ్గయ్యపేట జనవరి 28 మేజర్ న్యూస్ :** మండలంలోని తిరుమగిరి గ్రామం లో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ చైర్మన్ గా తిరుమలగిరి గ్రామానికి చెందిన వెంకటేష్ విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. కలియుగ దైవంగా భావించే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి చైర్మన్గా ఉండాలంటే కనీసం స్వామివారి పట్ల భక్తి,నమ్మకం, సేవా భావం ఆధ్యాత్మికత కలిగిన వ్యక్తి అయి ఉండాలని పలువురు వాదన. ఇటువంటి లక్షణాలు వెంకటేష్ కి లేకపోవడంతో చైర్మన్ గా నియమిస్తే ఆలయ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా ఉంటుందని పలువురు భక్తులు వాపోతున్నారు. ఆ గ్రామంలో రాజకీయ కక్ష సాధింపు గొడవలతో నిత్యం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ఉంటాడని గ్రామస్తులు తెలుపుతున్నారు. అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం గ్రావెల్ ఇసుక అక్రమ రవాణా తదితర అక్రమ వ్యాపారాలు రాజకీయ నాయకుల అండదండలతో చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతూ ఉంటారని పలువురు తెలుపుతున్నారు. అంతేకాక నిత్యం స్వామి వారి ఆలయంలోకి ప్రవేశించి ఆలయ అధికారులపై దుర్భాషలాడుతూ వారిని బెదిరింపులకు పాల్పడుతూ ఆధిపత్యాన్ని చెలాయిస్తూ తన కార్యకలాపాలు సాగిస్తూ ఉంటాడని అలాగే గత రెండు సంవత్సరాల క్రితం స్వామివారి ఆలయంలో నిర్వహించిన బహిరంగ వేలం పాటలో మేకపోతును సుమారు 15 వేల రూపాయలకు దక్కించుకొని ఆ బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాక ఆలయంలో నిర్వహించే బహిరంగ వేలం పాటలో స్వామివారికి బకాయిలు కూడా కట్టకుండా కాలయాపన చేస్తూ స్వామి వారి ఆదాయానికి పంగనామా లు పెడుతున్నట్లుగా ఆలయ రికార్డుల ద్వారా తెలుస్తుంది. రాజకీయాల్లో ప్రత్య క్షంగా పరోక్షంగా ఉన్న వ్యక్తి చైర్మన్ పదవికి అనర్హుడు అనే నిబంధన ఉన్నప్ప టికీ రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధం ఉన్న వ్యక్తి చైర్మన్ కావడం నిబంధన లకు విరుద్ధమని పలువురు భావిస్తున్నారు. ఆలయం చుట్టూ రాజకీయ నాయకుల ఫ్లెక్సీలతో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలే అందుకు నిదర్శనం. ఈ విధంగా వెంకటేష్ చైర్మన్ అయితే స్వామి వారి ఆలయంలో అక్రమ దందా నిర్వహించే ప్రమాదం ఉందని పలువురు భక్తులు భయాందోళన చెందుతున్నారు. కనుక ప్రజాప్రతినిధులు దేవదాయ శాఖ ఉన్నతాధికారులు ఆధ్యాత్మికత కలిగిన వ్యక్తులకు చైర్మన్ గా అవకాశం కల్పిస్తే ఆలయ అభివృద్ధి కి స్వామి వారి ప్రతిష్టకు మంచి గుర్తింపు వస్తుందని పలువురు కోరుతున్నారు. ఈ క్రమంలో నాయి బ్రాహ్మణులు విశ్వబ్రాహ్మణులు చైర్మన్ పదవి కోసం ఆశగా ఎదురు చూస్తున్నట్లు తెలుస్తోంది.

# రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమణాలను తొలగింపు

విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ : నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డి.సి.పి. షీరిన్ బేగం సూచనలతోవన్ ట్రాఫిక్ ఏ.సి.పి రామచంద్ర రావు ఆధ్వర్యంలో వన్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఏ.ఉమమహేశ్వర రావు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గుణారామ్, వారి వారి సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బుధవారం సాయంత్రం కేఆర్ మార్కెట్ భావనారాయణ వీధి వరకు తనిఖీలను చేసి అక్రమంగా పార్క్ చేసిన



వాహనాలను, రోడ్డు ఆక్రమించి ఉంచిన వస్తువుల తొలగింపు. రోడ్డును ఆక్రమించరాదని, ఇష్టానుసారం రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయరాదని, రోడ్లపై ఎటువంటి వస్తువులను పెట్టరాధని, వాహనదారులను, ప్రజలను ఇబ్బందులకు గురి చేయకూడదని, ఈ విధంగా అంతరాయం కలిగిస్తూ ఉంటే మీపై ట్రాఫిక్ పరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# సాగు ఖర్చులకు అనుగుణంగా పంట రుణాలు మంజూరు చేయండి



(మొదటిపేజీ తరువాయి)

ఎకరా విస్తీర్ణానికి రుణ పరిమితి (స్కేల్ ఆఫ్ ఫైనాన్స్)పై ప్రతిపాదనల రూపకల్పనకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. ఎకరానికి మిరప పంటకు 1లక్ష 20 వేలు పత్తి పంటకు 60 వేలు, వరి పంటకు 46 వేలు, మొక్కజొన్నకు 45 వేల చొప్పున రుణాలను మంజూరు చేయాలని అనంతవరంకు చెందిన ప్రగతిశీల రైతులు కె.నరసింహారావు కలెక్టర్ను కోరారు. గత ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో వివిధ పంటల సాగు వ్యయం, పంట దిగుబడి విలువ, రుణ పరిమితి వివరాలను పరిశీలించి.. ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో సాగు ఖర్చు, దిగుబడి విలువ అంచనాల ఆధారంగా నిర్ణయించాల్సిన రుణ పరిమితిపై వ్యవసాయం, ఉద్యాన, మత్స్య, తదితర శాఖల అధికారులు తమ అభిప్రాయాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు వివిధ పంటల సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల కొనుగోలు, పంట కోతల వరకు అయ్యే ఖర్చుల వివరాలను తెలియజేశారు. దీనిపై కలెక్టర్ లక్ష్మీశ స్పందిస్తూ పైన పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ ద్వారా 2026-27కు గాను రైతులకు వరి, ఎడిమిర్చి, పచ్చిమిర్చి, మామిడి, అయిల్పామ్, వేరుశనగ, పత్తి, వంటి పంటలతో పాటు పట్టు పురుగుల చేపలు రొయ్యలు పెంపకం దారులు మత్సకారులకు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకుగాను రుణపరిమితిని ప్రతిపాదించడం జరిగిందన్నారు. రైతుల ప్రయోజనాలను సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గతేడాది కంటే రుణపరిమితిని పెంచడం జరిగిందన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ (రుణ పరిమితి కి అదనంగా 30 శాతం వరకు బ్యాంకులు రుణాలు మంజూరు చేసే అవకాశముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, అనుబంధ రంగాల రైతుల సంక్షేమానికి అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా అందించే రుణాలపై రైతులలో అవగాహన కల్పించి సాధ్యమైనంత మేరకు రైతులు ఋణాలను పొందేలా కృషి చేయాలని ప్రగతిశీల రైతులకు జిల్లా కలక్టర్ డా. జి. లక్ష్మీశ సూచించారు. సమావేశంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ సిఈఓ ఎ. శ్యామ్ మనోహర్, జిఎం ఎ. రంగబాబు, ఎల్డీఎం ఎం ప్రియాంక, జిల్లా వ్యవసాయ అధికారి డిఎంఎఫ్. విజయకుమారి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, మత్స్య శాఖ అధికారి డిడి చక్రాణి, జిల్లా పశువర్ధక శాఖ అదికారి ఎం హనుమంతరావు, ప్రగతిశీల రైతులు కె.నరసింహారావు, పి.నాగేశ్వరరావు, ఎ.అజయ్ కుమార్, తదితర బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ భద్రావతి సమేత భావనాఋషిస్వామి వారి కళ్యాణం



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల శ్రీ భద్రావతి సమేత భావన రుషి స్వామి వారి దేవస్థానంలో స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌతం నిర్వహణలో పురోహితులు సుధాకర్ కళ్యాణ ఘట్టం యావత్తు శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అందె జగదీష్, సూర్యభవానిలు పీటల మీద కూర్చుని స్వామి వారి కళ్యాణాన్ని విశేషంగా నిర్వహించారు గ్రామస్తులు విరివిగా పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు తీసుకుని స్వామివారి ఆశీస్సులు పొందినారు. ఆలయ కమిటీ సభ్యులు ఉడత చిత్తరంజన్నాయి, గుత్తికొండ సత్యనారాయణ, కొడాలి శ్రీకాంత్, మురుగుడు నాంచారయ్య, కోదాటి నాగయ్య, జంజనం రామ్మోహన్రావు, విట్టంశెట్టి సుధాకర్రావు, విట్టంశెట్టి దుర్గారావు, మహిళల విశేషంగా పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రేపటినుండి బిళ్ళనపల్లి అంకమ్మ తల్లి తిరునాళ్లు

**మూడు రోజులపాటు వైభవంగా ఉత్సవాలు**
**జిల్లా నలుమూలల నుంచి భక్తుల తరలింపు**



**హనుమాన్ జంక్షన్, జనవరి 28, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం బిళ్ళనపల్లి గ్రామంలో వేంచేసిన శ్రీ అంకమ్మ తల్లి వారి వార్షిక తిరునాళ్లు ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు కొండపావులూరి వెంకట బాబురావు, కొండపావులూరి మోహన్ కుమార్, హేమంత్ కుమార్ తెలిపారు. తిరునాళ్ల మొదటి రోజు అయిన 30వ తేదీ ఉదయం అమ్మవారికి మంగళస్నానం చేయించి, ప్రత్యేక అలంకరణ అనంతరం కుంకుమ పూజ, అష్టోత్తర పూజలతో పాటు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదే రోజు సాయంత్రం మారెమ్మ తల్లి ఊరేగింపు వైభవంగా జరగనుందని తెలిపారు. రెండవ రోజు 31వ తేదీ శనివారం, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అధిష్ఠింపజేసి, మేళతాళాల నడుమ గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు చెప్పారు. తిరునాళ్ల చివరి రోజు అయిన ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం, అమ్మవారికి పాల పొంగళ్ళు, నైవేద్యాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకునే కార్యక్రమం ఉంటుందని వివరించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఆలయ అర్చకులు పల్లా సాయి వీర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ తిరునాళ్లకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అంకమ్మ తల్లి తిరునాళ్లను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పశు వైద్య శిబిరంలో ఉచిత వైద్యం, మందుల పంపిణీ

**పెదపారుపూడి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మోపర్రు గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో పశుసంవర్ధక శాఖ గుడ్లవల్లేరు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ శాఖ ద్వారా గ్రామాలలో ఉచితంగా నిర్వహిస్తున్న ఈ పశు వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. ఈ నెల 31వ తేదీ వరకు అన్ని గ్రామాలలో ఈ వైద్య శిబిరాలను నిర్వహించి అవసరమైన పశువులకు చికిత్సలు చేయడంతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ జి.వి.నరసింహారావు పర్యవేక్షణలో జరిగిన ఈ పశు వైద్య శిబిరంలో డాక్టర్ వనిత, డాక్టర్ రామలక్ష్మి సిబ్బందితో కలిసి పాల్గొని పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు సంబంధించి 25 పశువులకు, సాధారణ వ్యాధులకు సంబంధించి తొమ్మిది పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు చేశారు. అలాగే మందులను కూడా ఉచితంగా అందజేశారు. అలాగే 14 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పశుపోషకులకు ఉచితంగా మినరల్ మిక్చర్ పంపిణీ చేశారు. అనంతరం దోసపాడు గ్రామంలో కూడా ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించి పశువులకు ఉచితంగా చికిత్సలు చేయడంతో పాటు మందులను పంపిణీ చేశారు.

## ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్ అ-నిశ్చిత్ ఇండెక్స్ 2.0 నివేదిక విడుదల

**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆర్థిక ఒత్తిళ్లు, ఆరోగ్య సంరక్షణ సమస్యలు, పని జీవిత అసమతుల్యత, విస్తృత సామాజిక ప్రమాదాల కారణంగా భారత దేశం అధిక అనిశ్చితిని ఎదుర్కొంటోంది. జాతీయ సూచిక 79 వద్ద ఉండటంతో, ఆర్థిక సంసిద్ధత, ఆరోగ్య సంరక్షణ స్థోమత, మానసిక శ్రేయస్సు, దీర్ఘకాలిక స్థిరత్వం గురించి ఆందోళనలు విస్తృతంగా ఉన్నాయి. అయితే, విజయవాడ, ఈ నివేదికలో 63 సూచికను నివేదించింది. జాతీయ, ప్రాంతీయ ప్రమాణాల కంటే గణనీయంగా తక్కువగా ఇది కనిపించినప్పటికీ అనేక ఉద్భవిస్తున్న ప్రమాదాలు, సామాజిక మార్పులు నగర అంతర్లీన ఆందోళనలను రూపొందిస్తూనే ఉన్నాయి. తమ ఉద్యోగాలు కృత్రిమ మేధస్సుతో భర్తీ చేయబడతాయనే భయం, ఆన్‌లైన్ మోసాలకు గురయ్యే అవకాశం, మానసిక ఆరోగ్య సవాళ్లు పెరుగుతున్న ప్రధాన ఆందోళనలలో ఉన్నాయి. జీవనశైలి ఒత్తిళ్లు, బాహ్య ప్రమాదాలు జీవిత దశలలో కలుస్తాయి కాబట్టి, ముందస్తు ప్రణాళిక, తగిన రక్షణను పొందడం విశ్వాసాన్ని బలోపేతం చేయడానికి, అనిశ్చితిని తగ్గించడానికి చాలా కీలకమని నివేదిక వెల్లడిస్తోంది.

## బిసి కులాలపై దాడులతో కూటమి ప్రభుత్వం పతనం ప్రారంభం

### బియస్పి రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు



**విజయవాడ మేజర్ న్యూస్ :** బహుజన కులాలైన ఎస్.సి, ఎస్.టి, బి.సి మైనారిటీలపై దాడులతో రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలుపరుస్తున్న కూటమి ప్రభుత్వం పతనం ప్రారంభం అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరగాని ఏడుకొండలు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో బిసిలపై ప్రేమ చూపించి, బిసిల పార్టీగా చెప్పుకొన్న అధికార తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బిసిలకు రక్షణ చట్టం తెస్తామని కల్లబొల్లి మాటలు చెప్పారు. అధికారంలోకి వచ్చిన పిమ్మట తమ సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తూ బిసి సమాజం మొత్తం తమచెప్పు చేతల్లో ఉండే విదంగా దాడులకు పాల్పడటం అనైతిక చర్యలుగా బావిస్తూ ఈ దాడులను బహుజన్ సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతన్న దాడులపై పార్టీ తరుపున నిరసన కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిల ప్రభావం కూటమి ప్రభుత్వం తగిన ప్రతిఫలం పొందుతుందని హెచ్చరిస్తూ, ఇకనైనా కూటమి ప్రభుత్వం సామాన్య కులాలపై దాడులు నిలిపి ఎన్నికల హామీలు అమలు పరుస్తూ బిసి రక్షణ చట్టం ఏర్పాటు చేసి జరిగిన దాడులపై సమగ్ర విచారణ జరిపించి నిందితులను చట్టప్రకారం శిక్షించి, బాధితులకు న్యాయం జరిపించాలని డిమాండ్ చేస్తున్నాట్లు తెలిపారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కనుమూరు గ్రామంలో పసుమర్తి అంజయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కును స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా అందజేశారు. అంజయ్య ఇంటికి వెళ్లిన కుమార్ రాజా ఆయనకు మంజూరైన 20వేల రూపాయల చెక్కును స్వయంగా లబ్ధిదారునికి అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దగ్గుపాటి ఫణికుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురాద్ ఆలీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే



**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అలినఖిపాలెం గ్రామంలో మీర్జా మురాద్ అలీ ఇటీవల మరణించగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మురాద్ ఆలి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే కుమార్ రాజా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గద్దల బుల్లయ్యకి ఘన నివాళులర్పించిన సిపిఎం నేతలు



**విస్సన్నపేట మేజర్ న్యూస్ :** కామ్రేడ్ గద్దల బుల్లయ్య 15 వ వర్ధంతి సందర్భంగా విస్సన్నపేట మండలం తాతకుంట్ల గ్రామంలో ఆయన స్థూపం వద్ద సిపిఎం జెండాను తాతకుంట్ల గ్రామ కార్యదర్శి గద్దల రాము ఎగరవేశారు. అనంతరం బుల్లయ్య చిత్రపటానికి ఆయన భార్య గద్దల మరియమ్మ పూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది.

## స్థలదాతకు జిల్లా కలెక్టర్ సన్మానం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణానికి విలువైన స్థలాలు ఇచ్చిన దాతలు అభినందనీయులు అని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రభుత్వ ఆసుపత్రుల నిర్మాణానికి స్థలాలు దానం చేసిన దాతలను ఘనంగా సత్కరించి, ప్రశంసాపత్రాలు అందచేశారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి గ్రామానికి చెందిన సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు, విశ్రాంత రవాణా శాఖ అధికారి నాదెళ్ల శివరామకృష్ణ విలువైన స్థలం ఉచితంగా ఇచ్చారు. శివరామకృష్ణ విదేశాల్లో ఉన్న నేపథ్యంలో వారి తరపున శివరామకృష్ణ మేనల్లుడు, పురిటిగడ్డ మాజీ సర్పంచ్ పరుచూరి సురేష్ సత్కారం, ప్రశంసా పత్రం అందుకున్నారు. హెల్త్ సూపర్ వైజర్ తోట సుధాకర్ పాల్గొన్నారు.

## ఈ నెల 30న మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ

**ఏర్పాట్లు పరిశీలించిన గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ..**



**గన్నవరం, జనవరి 28, మేజర్ న్యూస్ :** గన్నవరం పట్టణం గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణకు సర్వం సిద్ధమైంది. ఈ విగ్రహం ఏర్పాటు పనులను స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు బుధవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. విగ్రహం చుట్టూ జరుగుతున్న సుందరీకరణ పనులు, లైటింగ్, ఇతర మౌలిక వసతుల నాణ్యతను ఆయన తనిఖీ చేశారు. గన్నవరం నడిబొడ్డున ఎంతో కాలంగా ఉన్న ఈ సెంటర్‌కు గాంధీ విగ్రహం కొత్త శోభను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని, ఈ నెల 30 న ఈ విగ్రహాన్ని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నేతలు, ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




## అల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమ్మె- గోడ పత్రిక ఆవిష్కరణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 12తేదీన ఎల్ ఐ సి ఉద్యోగులు చేస్తున్న దేశ వ్యాప్త ఒక రోజు సమ్మె డిమాండ్స్ కు సంబందించిన గోడ పత్రికను యూనియన్ నాయకులు బుధవారం స్థానిక ఎల్ ఐ సి డివిజనల్ కార్యలయం వద్ద విడుదల చేశారు.ఈ సందర్భంగా ఐసిఈయు ప్రధాన కార్యదర్శి జి. కిషోర్ కుమార్ మాట్లాడుతూ,కార్మికులు త్యాగాలతో, పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను లేబర్ కోడ్ లుగా మార్పు చేయటానికి నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు,ఇన్సూరెన్స్,బ్యాంకింగ్ వంటి రంగాలకు చెందిన లక్షలాది మంది కార్మికులు, ఉద్యోగులు ఫిబ్రవరి 12వ తేదీన దేశ వ్యాప్తంగా సమ్మె పిలుపు ఇచ్చారని పేర్కొన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం, గ్రాట్యుటీ చట్టం వంటి 38 కీలక కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడం కార్మికుల హక్కులను హరించి వేయడమే అని వివరించారు. ఇన్సూరెన్స్ రంగం లోకి 100% విదేశీ పెట్టుబడులు అనుమతిచడం దేశీయ పొదువుపైన ప్రతికూల ప్రభావితం చూపుతుంది అని పేర్కొన్నారు.ఎల్ ఐ సి క్లాస్ 3, 4 కాడర్ లో రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలని, అందరికి పాత పెన్షన్ పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి. కిషోర్ కుమార్, వై. స్వామినాథ్, ఎ.మల్లి కార్జున ప్రసాద్, ఎ.శ్రీనివాస రావు, ఎస్ వి.రత్న రావు, పి.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్య సంరక్షణకు సత్వర సాయం



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** పేదల ఆరోగ్య సంరక్షణకు ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి సత్వరమే ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లు మంజూరయ్యాయి. వీటిని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం అందజేశారు. జి.కొండూరుకు చెందిన పజ్జూరు రుక్మిణికి రూ.1,67,967లు, కోడూరుకు చెందిన డొక్కు నాగేశ్వరరావుకు రూ.1,02,893లు, రెడ్డిగూడెం మండలంలోని రాఘవపురంకు చెందిన చంద్రగిరి నాగరాజుకు రూ.3,54,063లు, జి.కొండూరు మండలంలోని గంగినేని గ్రామానికి చెందిన భూక్య అఖిల్ కు రూ.2,00,826లు మంజూరయ్యాయి. వీటికి సంబంధించిన ఎల్.ఓ.సీలను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అనారోగ్య బాధితులు వెంటనే కోలుకోవాలని ఆకాంక్షించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్టుర్పులో ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పశువైద్యాధికారి డాక్టర్ దేవిన హరీష్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 362 పశువులకు ఉచిత వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా డా" కోసూరు రవీందర్రావు హాజరు కాగా డా॥ దేవిన హరిష్ ఆధ్వర్యంలో ఏహెచ్ఏ లు బి. కిషోర్, ఎస్.కె షబ్బీర్, జయంత్, బాజీ, ఫయోజ్ వైద్య సేవలు అందించినారు. ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, నట్టల నివారణకు మందులు చండి పరీక్షలు, ఖనిజ మిశ్రమము ప్యాకిట్లు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్నా పశుభీమ పథకం ఆవశ్యకతను రైతులకు వివరించారు. సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరావు, కొడాలి పిఎసిఎస్ అధ్యక్షులు గుత్తి కొండ వరప్రసాద్, దాసరి శివవెంకటసుబ్బయ్య, దాసరి ప్రభుకుమార్, వేములపల్లి రామ్గోపాల్ పాల్గొన్నారు. అలాగే 31వ వరకు జరిగే పశు ఆరోగ్యశిబిరాలను -పశు పోషకలు సద్వినియోగం చేసుకోవాలని డావ కోసూరు రవీందర్రావు, డా॥ దేవిన హరిష్ తెలిపారు

# పేదల ఆరోగ్య సంరక్షణకు సత్వర సాయం

### ఎల్.ఓ.సీలను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జి కొండూరు మండలం జి కొండూరు గ్రామం పేదల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సత్వరమే ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన పలువురికి మెరుగైన వైద్యసేవల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి)లు మంజూరయ్యాయి. వీటిని విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం అందజేశారు. జి.కొండూరుకు చెందిన పజ్జూరు రుక్మిణికి రూ.1,67,967లు, కోడూరుకు చెందిన డొక్కు నాగేశ్వరరావుకు రూ.1,02,893లు, రెడ్డిగూడెం మండలంలోని రాఘవపురంకు చెందిన చంద్రగిరి నాగరాజుకు రూ.3,54,063లు, జి.కొండూరు మండలంలోని గంగినేని గ్రామానికి చెందిన భూక్య అఖిల్‌కు రూ.2,00,826లు మంజూరయ్యాయి. వీటికి సంబంధించిన ఎల్.ఓ.సీలను అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అనారోగ్య బాధితులు వెంటనే కోలుకోవాలని ఆకాంక్షించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), మాజీ ఏఎంసీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు జి కొండూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు మండల కార్యదర్శి లంక నాగేశ్వరరావు జి కొండూరు గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరూ విజయ్ కుమార్ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### అతి తక్కువ ప్రీమియంతో

## యాక్సిడెంటల్ పాలసీ

### ప్రతి ఒక్క కుటుంబానికి భరోసా ఇది

### బీజేపీ జిల్లా కార్యదర్శి మారాసు కృష్ణమోహన్

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు హెల్త్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ప్లాన్‌తో సమగ్ర రక్షణ పొందుతారని, వ్యక్తిగత ప్రమాదాల నుంచి అతి తక్కువ ప్రీమియంతో భీమా పొందవచ్చని బీజేపీ జిల్లా కార్యదర్శి మారాసు కృష్ణమోహన్ తెలిపారు. అలాంటి అద్భుతమైన పథకాలు ప్రజలకు తెలపవలసిన బాధ్యత అందరిమీద ఉన్నదని, తద్వారా చిన్న సన్నకారు వ్యాపారులకు, దినసరి కూలి చేసుకొనేవారికి, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలుపుతూ, పోస్టల్ డిపార్ట్మెంట్, ఆదిత్య బిర్లా హెల్త్ ఇన్సూరెన్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న పర్సనల్ యాక్సిడెంట్ పాలసీ గురించి ఇబ్రహీంపట్నంకి చెందిన బండి రాంబాబు, బోగిరెడ్డి రవి, చిట్టెలు హరీష్,కోనేరు ఆంజనేయులు,బండి రాంబాబు, నక్కా రమేష్,నల్లగొండ కొండ లకు వివరించి అతి తక్కువ 749/- ప్రీమియం కలిగిన 15 లక్షల బీమా వస్తుందని తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ 18 నుండి 65 సంవత్సరాల వయసు వరకు ఉన్న వారు అర్హులని మరిన్ని వివరాలకు దగ్గరలోని పోస్ట్ ఆఫీసు అధికారులను సంప్రదించాలని తెలియజేశారు.

## శ్రీ భావనఋషి దేవాలయ నిర్మాణానికి విరాళాల పరంపర



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ఘంటసాల పరిధిలో గల గోటకం - ఏ, బి, జ్ఞానోదయ కాలనీలు సహకారంతో శ్రీ శ్రీ శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనఋషి దేవాలయ నిర్మాణానికి గొర్రెపాటి ఫౌండేషన్ చైర్మన్, ప్రవాస భారతీయుడు గొర్రెపాటి రంగనాథ బాబు రూ 50వేలు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ రూ 10 వేలు, శ్రీకాకుళం డి. సీ. చైర్మన్ అయినపూడి భాను ప్రకాష్ రూ 10 వేలు కలసి రూ 70 వేలు ఆలయ కమిటీ సభ్యులైన తుమ్మలచర్ల మురళీకృష్ణ, ఆకురాతి సుబ్రమణ్యం, పడవల బాబురావులకు ఆలయ ఆవరణలో గొర్రెపాటి వెంకట రామకృష్ణ అందజేశారు. వెంకట రామకృష్ణ మాట్లాడుతూ గొర్రెపాటి ఫౌండేషన్ చైర్మన్, గొర్రెపాటి రంగనాథ బాబు అమెరికా వెళుతూ అని వార్య కారణాల చేత రాలేక, నా చేతికిచ్చి కమిటీ వారికి అందజేయమని తెలుపుగా, నేను వారికి అందజేసినట్లు ఆయన తెలిపారు. కమిటీ మెంబర్స్ మునగాల దొరబాబు. గుత్తికొండ శ్రీనివాసరావు, బొడ్డు శేషు, నల్లమూలు నాగేశ్వరరావు, పోలన రమణయ్య, తుమ్మలచర్ల దుర్గాప్రసాద్, తదితర గ్రామస్తులు పాల్గొని దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలసిన ఘంటసాల సర్పంచ్ దంపతులు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వేమన చందనను ఘంటసాల గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, గొర్రెపాటి శ్రీనివాసరావు దంపతులు బుధవారం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 30 నుంచి మొవ్వ గోపాలుని బ్రహ్మోత్సవాలు







**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 30వ తేదీ శుక్రవారం నుంచి ఫిబ్రవరి 1 తేదీ ఆదివారం వరకు ఆలయ అర్చకులు దీవి. హనుమాన్, వంశీ మోహన్ల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. వి. సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభంరోజైన శుక్రవారం ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన, స్వామివారిని పెళ్లి కుమారుని చేయుట, శ్రీ రుక్మిణి సత్యభామ అమ్మవార్లను పెళ్లి కుమార్తెలను చేయుట, అనంతరం తీర్థప్రసాదాలు వినియోగం. అలాగే సాయంత్రం మహాకవి క్షేత్రయ్య ఆరాధన ఉత్సవం, గ్రామ సంకీర్తన, వాస్తు పూజ, వాస్తు హోమం, ధ్వజారోహణ వంటి కార్యక్రమాలు నిర్వహించనునట్లు తెలిపారు. 31వ తేదీ శనివారం ఉదయం నిత్య హోమం, బలిహరణ, లోకకళ్యాణార్థం సమస్త గ్రహదోష పరిహార్థం, నారా సింహ హోమం. సాయంత్రం ఎదుర్కోలు సన్నాహం, శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలు ముగింపు రోజైన ఫిబ్రవరి 1వ తేదీ ఉదయం నిత్య హోమం, బలిహరణ, చతుర్దశ కలశ స్నపన, చక్రస్నానం, పూర్ణాహుతి, ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీ పుష్ప యాగం, ధ్వజారోహణ, పవళింపు సేవ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కార్యనిర్వాహణాధికారి ఎస్. వి. సుబ్బారావు తెలిపారు.

# స్ఫూర్తి శేషులు మండలి వెంకట కృష్ణారావు



## ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు

**ఘంటసాల, మేజర్ న్యూస్ :** స్ఫూర్తి శేషులు, మానవతావాది, మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు అని ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు కొనియాడారు. మండల కేంద్రమైన ఘంటసాల పెద్దగూడెంలో తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిరిశం బాలకోటయ్య ఆధ్వర్యంలో మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. తీన్మార్, సాంప్రదాయ వాయిద్యాలు, కోలాటం, గంగిరెద్దుల అభివాదాల నడుమ ప్రధాన రహదారి వద్ద గ్రామస్తులు స్వాగతం పలకగా, పూల వర్షాల నడుమ బుద్ధప్రసాద్ కాలినడకన సభా ప్రాంగణానికి చేరుకున్నారు. దివంగత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి బుద్ధప్రసాద్ పూలమాలలతో నివాళి ఘటించారు. వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించిన అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో వెంకట కృష్ణారావు శతజయంతి వేడుక జరపడం అభినందనీయం, ఆదర్శనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. కోట్ల మంది హృదయాలలో ఉన్న వెంకట కృష్ణారావు కీర్తిశేషులు కాదు స్ఫూర్తి శేషులని కొనియాడారు. ముఖ రొయ్యల వ్యాపారి మోరీ ఆదినారాయణ సహకారంతో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ప్రజా కళాకారులు నందేటి శ్రీనివాసరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ అవనిగడ్డ నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకులు దిరిశం వెంకట్రావ్ ఏర్పాట్లను పర్యవేక్షించగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, జానపదకళల మాజీ చైర్మన్ పొట్లూరి హరికృష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గ, నాటక అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ పైడిపాముల స్వప్న, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బోలెం నాగమణి, పీఏసీఎస్ చైర్మన్ బండి పరాత్పరరావు, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి రామకృష్ణ, ఘంటసాల సర్పంచ్ బాణావతు వెంకటేశ్వరమ్మ, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు, కుంపటి శృతి, జనసేన పార్టీ సీనియర్ నేత అనుమకొండ పూర్ణ చంద్రశేఖర్, బుల్లా కిషోర్, దాసి సీతారామరాజు, ఓంకార్, బుజ్జి, కళాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, శ్రద్ధతో చదువుకొని పదో తరగతి పరీక్షల్లో విజయం సాధించాలి



**పెడన, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు ఈ మేరకు ఆయన పట్టణంలో గల మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులతో ముచ్చటించి ఉపాధ్యాయులుగా మారి కూడికలు, తీసివేతలు ఎంతమేరకు చేయగలుగుతున్నారో స్వయంగా పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఎలా బోధించాలి అనే విషయాలపై ఉపాధ్యాయులకు విసిదీకరించామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతో ఫౌండేషనల్ లీటరసి న్యూమరసి(ఎఫ్ ఎల్ ఎన్) కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.ఇందుకోసం ప్రాథమిక పాఠశాలలో న్యూమరసి బేసిక్స్ ఎంతవరకు అమలు అవుతుందో పరిశీలించడం జరుగుతుందన్నారు. అలాగే ఉన్నత పాఠశాలలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలను బాగా వ్రాసేందుకు వీలుగా నూరు రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. ఇందులో ఇప్పటికే 54 రోజులు గడిచిపోయాయన్నారు. ఇప్పటివరకు విద్యార్థులు ఏమాత్రం సబ్జెక్టులు నేర్చుకున్నారో పరీక్షలు ఏ విధంగా తయారవుతున్నారు గమనించేందుకు పాఠశాలలను సందర్శిస్తున్నామన్నారు. ప్రతి పాఠశాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించామని వారు ఏ విద్యార్థికి ఏ సబ్జెక్టులో సహాయం కావాలో తెలుసుకుని ఆ సహాయం అందించేలా ఏర్పాట్లు చేశామన్నారు. అంతే కాకుండా ప్రతి విద్యార్థికి ఉపయోగపడే విధంగా ప్రత్యేకించి స్టడీ మెటీరియల్ అన్ని పాఠశాలలకు అందజేశామన్నారు క్రమం తప్పకుండా స్లిప్ టెస్టులను నిర్వహిస్తున్నామని, నూటికి నూరు శాతం విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని సాధించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డి ఈ ఓ సుబ్బారావు, స్థానిక ఎంఈవోలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చీడపీడల యాజమాన్య పద్ధతులపై శిక్షణ



**మొవ్వ మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాల శాస్త్రవేత్తల బృందం మండల పరిధిలోని కోసూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం మినుము పంటల సాగులో సమగ్ర చీడ పీడల యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కేవికే సమన్వయ కర్త డా:డి.సుధా రాణి మాట్లాడుతూ పంటల సాగులో అధిక మోతాదులో రసాయనాలు వినియోగిస్తున్నారని, మూడు లేక నాలుగు మందులు కలిపి పిచికారీ చేయడం ద్వారా దుష్ప్రభావాలు కలుగుతున్నాయని, సాగు ఖర్చు అధికంగా మారి నికర ఆదాయం తగ్గుతుందని, రసాయనేతర పద్ధతులు అవలంభించి అవశేష రహిత పంట ఉత్పత్తులు పొందాలని తెలియచేశారు. ప్రస్తుత మినుము సాగులో కలుపు యాజమాన్య పద్ధతులను, వైరస్ తెగుళ్ల సమగ్ర యాజమాన్యం, సమగ్ర చీడ పీడల యాజమాన్యం, కాండం గజ్జి యాజమాన్యం తదుపరి అంశాలపైన, చేపట్టాల్సిన మెళకువలను గూర్చి రైతులకు శిక్షణ కార్యక్రమంలో రైతులకు వివరించారు. శిక్షణా అనంతరం మినుము పంటను క్షేత్ర సందర్శన చేసి పొగాకు లద్దె పురుగు నివారణకు నొవాల్యూరాన్ 200 మి.లీ ఎకరానికి పిచికారి చేసుకోవాలని, బూడిద తెగులు నివారణకు ప్రోపికొనజోల్ 200 మి. లీ లేదా మైక్లోబ్యుటానిల్ 200 గ్రా. చొప్పున ఎకరానికి పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేవికే సస్యరక్షణ శాస్త్రవేత్త రేవతి, గ్రామ వ్యవసాయ సహాయకులు హుస్సేన్, గ్రామ ఆదర్శ రైతులు వేణుమోహన్, గోగినేని మునెంద్రరావు, వీర్ల శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, బాలయ్య, రవి, మారుతి, రమేష్, డొక్కు కృష్ణ, తాత ఆంజయ్య, సాంబాశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్లు (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాముకు పకడ్బందీ భద్రతా కల్పించడం జరిగినప్పటికీ నిరంతర పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆదేశించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా సాధారణ నెలవారీ తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని మార్కెట్ యార్డ్లో గల ఈవీఎం, వీవీప్యాట్ల గోదామును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరుతో పాటు అగ్నిమాపక విద్యుత్ పరికరాలను పరిశీలించి అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనూ మూడు నెలలకు ఒక సారి (త్రైమాసిక) తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారుజ ఎలక్ట్రానిక్ వోటింగ్ మెషిన్లు (ఈవీఎం), వీవీప్యాట్ల గోదాము తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, వై. రామయ్య (తెలుగుదేశం), కందుల పరమేశ్వరరావు (ఆప్), కె వెంకట రత్నం (బీఎస్పీ), జే శ్రీనివాస్ (జనసేన ) బొంతు కృష్ణారెడ్డి (బీజేపీ) ఆర్ రమణయ్య (వై.ఎస్.ఆర్.సి.పి) ఏఎస్ ప్రసాద్, ఎస్ ధనుంజయరావు (కాంగ్రెస్) తదితరులు ఉన్నారు.



## గ్రీవెన్స్ సెల్‌లో పలు సమస్యలకు సంబంధించి అర్జీలు

**పామర్రు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్లో స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. బుధవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో పలువురు ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా భూ సర్వే, పట్టాదారు పాస్ పుస్తకాలు, గృహ నిర్మాణం, విద్యుత్ స్తంభాలు వంటి సమస్యలకు సంబంధించి 16 అర్జీలు అందాయి. వీటిపై ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అందిన అర్జీలలో 7అర్జీలకు సంబంధించి వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామివారి 48వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** కాలజ్ఞాన ప్రదాత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారి 48వ వార్షిక కళ్యాణ మహోత్సవాలు చల్లపల్లిలో ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని విజయవాడ రోడ్డులో ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో ఉదయం ధ్వజ ప్రతిష్ట, కలశ ప్రతిష్ఠ, అఖండ జ్యోతితో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. చల్లపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ఉత్సవాల తొలిరోజు ఆలయంలో స్వామివారిని ఆవు పాలతో అభిషేకం చేశారు. విశేష పుష్ప అలంకరణతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మశ్రీ కొండిపర్తి లీలా జయకృష్ణమాచార్యులు బ్రహ్మత్వంలో వేద పండితులు శ్రీ స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. యలమర్తి దిలీప్ దంపతులు, కావూరి రవీంద్రబాబు దంపతులు, కదారు బాల శ్రీనివాసమూర్తి దంపతులు స్వామి వారి కళ్యాణం జరిపించారు. మండల విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శామీరుపేట సాయిబాబు, ప్రధాన కార్యదర్శి నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ట్రెజరర్ కేశనకుర్తి శరత్ బాబు, కమిటీ పెద్దలు కావూరి పరమేశ్వరరావు, పూసపాటి బ్రహ్మానందరావు, డోలా శ్రీనివాసరావు, అడ్డాడ వెంకటేశ్వరరావు, కేశనకుర్తి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## తీర గ్రామాల రక్షకుడు స్వర్గీయ మండలి

## సొర్ల గొంది గ్రామస్తులు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** 1977 ఉప్పెన అనంతరం దివిసీమలో తీర గ్రామాలకు రక్షకుడు గా స్వర్గీయ మండల వెంకటకృష్ణారావు నిలిచారని సొర్లగొంది అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ పునర్నిర్మాత స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం వంతెన సెంటరులో స్వర్గీయ మండలి విగ్రహానికి నాగాయలంక మండలం సొర్లగొంది గ్రామ మండలి అభిమానులు, కూటమి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కారాణి రామ్ కుమార్, తమ్ము వెంకటేశ్వరరావు, కొక్కిలిగడ్డ నాగేశ్వరరావు, కారాణి వీర వెంకటేశ్వర్లరావు, సైకం వీరబాబు, కారాణి సరస్వతి, కారాణి నాగేశ్వరరావు, కారాణి నాగరాజు, రాజారావు, ఖాదర్ బాబు, తమ్ము మణి, కారాణి జాహ్నవి, సైకం వీరకుమారి, కారాణి ప్రసాద్, ఆదినారాయణ, జరాలు, కొక్కిలిగడ్డ వెంకట్రావు, కారాణి వెంకటేశ్వరమ్మ, కీర్తన, నాగరాజు పలువురు కూటమి నేతలు మండలి అభిమానులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 6న మద్దిలపాలెంలో మహా పురుషుడు మండలి నాటక ప్రదర్శన

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఫిబ్రవరి 6వ తేదీ గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మద్దిలపాలెంలో "మహా పురుషుడు మండలి" నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక గాంధీక్షేత్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సందర్భంగా మద్దిలపాలెం కళా భారతి ఆడిటోరియంలో విశాఖపట్నం కళా భారతి విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ, విశాఖపట్నం రైటర్స్ అకాడమీ, విశాఖపట్నం గాంధీ సెంటర్, అవనిగడ్డ గాంధీ క్షేత్రం సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డాక్టర్ దీర్ఘాసి విజయ భాస్కర్ రచించిన ఈ మహా పురుషుడు మండలి నాటకాన్ని తాడేపల్లి అరవింద ఆర్ట్స్ వారిచే ప్రధాన పాత్ర,, దర్శకత్వం గంగోత్రి సాయిచే ఈ నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, ప్రత్యేక అతిధిగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, విశాఖపట్నం రైటర్స్ అకాడమీ చైర్మన్ వీవీ రమణమూర్తి, నాగార్జున యూనివర్సిటీ పూర్వ ఉప కులపతి ప్రొఫెసర్ బాల మోహనదాస్, కళా భారతి అధ్యక్షులు ఎంఎస్ఎస్ రాజు, కార్యదర్శి శ్రీరామదాస డాక్టర్ జీ.ఆర్.కే.ప్రసాద్ (రాంబాబు), కృష్ణా యూనివర్సిటీ పూర్వ ఉప కులపతి ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు, కార్యక్రమ కో-ఆర్డినేటర్ మేడా మస్తాన్ రెడ్డి, డాక్టర్ కేవీఎస్ మూర్తి పాల్గొంటారని తెలిపారు.

## ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపికైన కానిస్టేబుల్ వెంకటేశ్వర రావు




**మొవ్వ, మేజర్ న్యూస్ :** కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో ఈ కాప్స్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న చలపాటి వీర వెంకటేశ్వరరావు ఇటీవల విడుదలైన గ్రూప్ -2 ఫలితాల్లో ఎక్సైజ్ ఎస్.ఐగా ఎంపికయ్యారు. పెదపారుపూడి మండలం లోని చినపారుపూడి గ్రామానికి చెందిన వెంకటే శ్వరరావు డిగ్రీ చదువుకొని 2020 లో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. సర్వీసు ప్రారంభంలో గుడ్లవల్లేరు పోలీస్ స్టేషన్‌లో పోస్టింగ్ పొంది గత రెండున్నరేళ్ల కాలంగా కూచిపూడి పోలీస్ స్టేషన్‌లో ఈ కాప్స్ కానిస్టేబుల్ విధులు నిర్వర్తిస్తూనే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యాడు. ప్రాథమిక విద్యా భ్యాసం అంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి క్రమశిక్షణ తో మెలుగుతూ తా జాగా ఎక్సైజ్ ఎస్.ఐ గా ఎంపిక కావడంతో కూచిపూడిఎస్.ఐ చావా. సురేష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది వెంకటేశ్వర రావును బుధవారం దుశ్శాలు వాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం చేస్తూనే ప్రిపరేషన్ కొనసాగించి, విజయాన్ని అందుకున్న వెంకటే శ్వర రావు మాట్లాడుతూ తన ప్రిపరేషన్ కి సహాయ సహకారాలు అందిం చిన, కుటుంబ సభ్యులకు, తోటి సిబ్బందికి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రోత్సహించిన పామర్రు సి.ఐ.వి. సుభాకర్ కు కృతజ్ఞతలు తెలిపాడు.

## క్యాంపస్ ప్లేస్మెంట్లో ఉద్యోగ అవకాశాలు




**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లిలోని శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో ఈనెల 24వ తేదీన జరిగిన క్యాంపస్ ప్లేస్మెంట్లో టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఫైనల్ ఇయర్ బిఎస్సి, బికాం విద్యార్థినిలు 26 మంది ఎంపికైనట్లు కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్బాబులు తెలిపారు. విద్యార్థినిలందరినీ బుధవారం కాలేజీ నుంచి ప్రత్యేక బస్సులో చెన్నయ్ పంపినట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థినిలను పాఠశాల యాజమాన్యం, అధ్యాపకబృందం అభినందించారు. విద్య మాత్రమే కాకుండా ఉద్యోగానికి సరిపోయేలా శిక్షణ అందిస్తున్న విద్యాసంస్థ వివేకానంద కళాశాల అని తెలిపారు.

# వైసీపీ నేతలు జోగి, పేర్ని ఫోటోలను దగ్ధం చేసిన టీడీపీ నాయకులు




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మాజీ మంత్రులు జోగి రమేష్, పేర్ని నానిలు నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటే తగిన మూల్యం చెల్లించుకుంటారని ఎఎంసి చైర్మన్ తెలుగుదేశం నాయకులు, కొల్లూరు వెంకటేశ్వరరావు హెచ్చరించారు. బుధవారం సాయంత్రం స్థానిక రాజీవ్ గాంధీ సెంటర్లో జోగి రమేష్ పేరుని నానిల చిత్రపటాలను తెలుగుదేశం నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొల్లూరి మాట్లాడుతూ నకిలీ మద్యం కేసులో అరెస్ట్ అయిన జోగి రమేష్ బెయిల్ పై విడుదలైన నేపథ్యంలో పెద్ద ఎత్తున ఊరేగింపుగా వెళ్లడం సిగ్గుచేటు అన్నారు. స్వాతంత్ర సమరయోధుడిలా ఊరేగింపుగా పోలీసులను బెదిరిస్తూ, వెళ్లడం మంచి పద్ధతి కాదన్నారు... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లను ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ప్రభుత్వంలో జరిగిన నకిలీ నెయ్యి విషయంపై చార్జి షీటు దాఖలు చేస్తే, అవాకులు, చవాకులు పేలుతూ మెట్లు మళ్లీ కడగాలి అని విమర్శిస్తున్న జోగి రమేష్, పేర్ని నానీలు తన నోరును అదుపులో పెట్టుకుంటే మంచిదని హెచ్చరించారు. రైతులకు మంచి చేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్ పై పేర్ని నాని విమర్శలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు. వైసీపీ నేతలు మాట్లాడే భాష వినాలంటేనే ప్రజలు సిగ్గుపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బండే రాఘవ, పర్చూరు దుర్గాప్రసాద్, బశీడే కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, దాసినేని శ్రీనివాసరావు, మండలి రామ్మోహన్రావు, కొల్లూరి బసవేశ్వర రావు, కొండవీటి మధుసూదన్ రావు, బచ్చు రమణ, మెగావత్తు గోపి, మై లా హరిబాబు, అన్నపురెడ్డి వెంకటేశ్వరమ్మ,, సీతామహాలక్ష్మి, చెన్ను బాబురావు, మెరుగు సోమిరెడ్డి, నలుకుర్తి రాము, చెక్క సత్యనారాయణ, రంగనాథ్, తానంక చంటి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి తిరుగు పయనం ఘనంగా ప్రారంభం

**జగ్గయ్యపేట:జనవరి 28 మేజర్ న్యూస్ :** శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారు, జగ్గయ్యపేట పట్టణంలోని రంగుల మండపం వద్ద 25 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రంగుల మహోత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని, బుధవారం పెనుగంచిప్రోలు గ్రామానికి తిరుగు పయనం సందర్భంగా గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారు సహా దేవతామూర్తుల విగ్రహాలకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్, యువనాయకులు శ్రీరాం చిన్నబాబు కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాన్ని శుభారంభం చేశారు. అనంతరం అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా, తెలుగు నాడు, అంగన్వాడి డ్వాక్రా



సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్, తుమ్మేపల్లి చిన్న, ఆచంట సతీష్, కాకులపాటి కృష్ణమోహన్, ఉత్సవ కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు ముందుండి పర్యావరణాన్ని కాపాడాలని విద్యానికేతన్ కరస్పాండెంట్ అశ్వరావు పాలెం సర్పంచ్ పండ్రాజు లంకమ్మ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక విద్యానికేతన్ స్కూల్స్ లో బుధవారం విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు ఐటీసీ, వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (వావ్) సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ ఛాంపియన్షిప్ లో తాము సేకరించిన ఓల్డ్ బుక్స్ ఏజీఎస్-ఐటీసీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగమైన చెట్లను కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. వాచ్ ప్రతినిధి హరీష్ మాట్లాడుతూ కాగితాన్ని రీసైకిల్ చేయడం ద్వారా మనం చెట్లు, నీరు, విద్యుత్‌ను కాపాడుతున్నట్లే అని భూమిని శుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం పడుతున్నామన్నారు. ప్రతి ఒక్కరు రీసైక్లింగ్ కు సహకరిస్తే చెట్లను



కాపాడుకోవచ్చన్నారు. అనంతరం వివిధ అంశాల్లో ఉత్తమంగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, ధృవపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వావ్ ప్రతినిధి హరీష్, విద్యానికేతన్ ప్రిన్సిపల్ లంకేశ్వరావు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ సేవలు అభినందనీయం

**జగ్గయ్యపేట జనవరి 28 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు గోపయ్య సమేత తిరుపతమ్మ భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం పట్టణములోని రంగుల మండపం లో రంగుల మహోత్సవం పూర్తిచేసుకుని స్వామి అమ్మవార్ల సహదేవతలతో పెనుగంచిప్రోలు ఆలయానికి తిరిగి వెళ్లే మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఎన్టీఆర్ సర్కిల్ లో పాత మున్సిపల్ కార్యాలయ ప్రాంతంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ కౌన్సిల్ ప్రతినిధి ముత్యాల సైదేశ్వరావు, జిల్లా కమిటీ ప్రతినిధి కట్టా గురవయ్య, అటహాక్ కమిటీ ప్రతినిధులు అల్లి రవిచంద్, సందల శ్రీనివాసరావు, చింతా శ్రీనివాసరావు, జుజ్జవరపు వెంకటరావు, కటకం ప్రసాద్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింటర్ ఎలక్ట్రాని మీడియా విలేకరులు అమ్మవారి భక్తులకు భోజన పదార్థాలు అందజేయటం అభినందనీయమన్నారు. సమాజంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పని చేసే విలేకరులు జగ్గయ్యపేట పట్టణంలో జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కొనసాగిన అన్నదాన కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు,



తిరుపతమ్మ తల్లి ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్, డైరెక్టర్ అప్పారావు ఏ సి పి తిలక్,జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, జగ్గయ్యపేట ఎస్సైలు రాజు, శంకర్ నాయక్, ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసు, చిలకల ఎస్ఐ సూర్య, చిలకల టు ఎస్ ఐ మణికంఠ, మున్సిపల్ వైస్ చైర్మన్ లు తుమ్మల ప్రభాకర్ రావు, హాఫీజున్నీసా ఫిరోజ్ ఖాన్ లు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధులు కొలగంటి ఆనందబాబు, పాపగంటిఆశీర్వాదం, విజయ్, వెంకట్రావు,వెంకటరమణ, శివ రామకృష్ణ, షేక్ బాషా, చేని రాంబాబు,వివిధ శాఖల అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లోకి మోంత్రా ఎలక్ట్రిక్ ప్రవేశం

## విజయవాడలో డీలర్‌షిప్ ప్రారంభం





**విజయవాడ, జనవరి 28, మేజర్ న్యూస్ :** మురుగప్ప గ్రూప్‌కు చెందిన క్లీన్ మొబిలిటీ విభాగం మోంత్రా ఎలక్ట్రిక్ ఆంధ్రప్రదేశ్లో తన కార్యకలాపాలు ప్రారంభించింది. అందులో భాగంగా రాష్ట్రంలో మొట్టమొదటి స్మాల్ కమర్షియల్ వెహికల్ డీలర్‌షిప్‌ను విజయవాడలో శ్రీరామ్ హర్ష ఎల్‌ఎల్‌పీ సహకారంతో ఏర్పాటు చేసింది. దక్షిణ భారతదేశంలో ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాల విస్తరణే లక్ష్యంగా ఇది ఏర్పాటు చేశారు. ఈ డీలర్‌షిప్ ద్వారా అత్యాధునిక సాంకేతికతతో కూడిన 'ఈవియేటర్' వాహనాన్ని కంపెనీ మార్కెట్లోకి పరిచయం చేసింది. ఈ సందర్భంగా మోంత్రా ఎలక్ట్రిక్ ఈ-ఎస్సీవీ విభాగం సీఈ వో సాజు నాయర్ మాట్లాడుతూ వాణిజ్య ఎలక్ట్రిక్ వాహ నాల వాడకం వేగంగా పెరుగుతున్న ప్రధాన మార్కెట్లలో దక్షిణ భారతదేశం ఒకటన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదే శ్‌లో మొత్తం ఎలక్ట్రిక్ వాహనాల ప్రవేశం ప్రారంభ దశలో ఉందని, వాణిజ్య, ఫ్లీట్ ఆధారిత విభాగాల్లో వేగం పుంజుకుంటోందని చెప్పారు. ఛార్జింగ్ మౌలిక సదుపాయాలు మెరుగుదల, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సస్టైనబుల్ ఎలక్ట్రిక్ మొబిలిటీ పాలసీ 202429 దీనికి తోడ్పడుతున్నాయని తెలిపారు. ప్రాంతీయ వాణిజ్య, పంపిణీ కేంద్రంగా విజయవాడ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో తక్కువ నిర్వహణ ఖర్చు, ముందస్తు అంచనా వేసే రోజు వారీ రూట్లు, తక్కువ ఆపరేషన్ డౌన్‌టైమ్ వంటి ప్రయోజనాల కారణంగా ఎలక్ట్రిక్ కార్గో వాహనాలను ఫ్లీట్ ఆపరేటర్లు ఎక్కువగా పరిశీలిస్తున్నారని తెలిపారు. దక్షిణ భారతదేశంలో ముఖ్యమైన లాజిస్టిక్స్ కారిడార్లలో ఒకటిగా ఉన్న విజయ వాడలో ఏర్పాటు చేసిన ఈ డీలర్‌షిప్ ఆంధ్రప్రదేశ్‌తో పాటు పరిసర రాష్ట్రాల్లోని వినియోగదారులు, వ్యాపార సంస్థలకు సేవలందించనుందని చెప్పారు. ఈ డీలర్‌షిప్ ద్వారా మోంత్రా ఎలక్ట్రిక్ ఈ-ఎస్సీవీ వాహనాల పూర్తి పోర్ట్‌ఫోలియోకు ఎండ్-టు-ఎండ్ యాక్సెస్ లభించనుందన్నారు. ఆఫ్టర్-సేల్స్, సర్వీస్ ఎకోసిస్టమ్ బలంగా ఉందన్నారు. డీజిల్, సీఎన్‌జీ వాహనాల నిర్వహణ ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో ఆచరణీయమైన ప్రత్యామ్నాయాలను వ్యాపార సంస్థలు చూస్తున్నాయన్నారు. ఈ సందర్భంలో ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాలకు ఆంధ్రప్రదేశ్ ఒక ముఖ్యమైన వృద్ధి మార్కెట్‌గా నిలుస్తోందని చెప్పారు. ప్రాంతీయ లాజిస్టిక్స్ ఆర్థిక వ్యవస్థకు విజయవాడ ఒక వ్యూహాత్మక ద్వారంగా ఉందన్నారు. ఈవియేటర్ వాహనాన్ని వివిధ రకాల ఆపరేటింగ్ పరిస్థితులు, లోడ్ సైకిళ్లలో కఠినంగా పరీక్షించామన్నారు. ఆర్థిక అవసరాలకు అనుగుణంగా అవసరమైన శక్తి, రేంజ్, నిర్వహణ వ్యయ సామర్థ్యాన్ని ఇది అందిస్తుందన్నారు. శ్రీరామ్ హర్ష ఎల్‌ఎల్‌పీతో మా భాగస్వామ్యం, బలమైన ఉత్పత్తితో పాటు నమ్మదగిన సర్వీస్ ఎకోసిస్టమ్‌ను వినియోగదారులకు అందించే మా సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ హర్ష ఎల్‌ఎల్‌పీ డీలర్ ప్రిన్సిపల్ శ్రీరామ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా పట్టణ ప్రాంతాలు, స్వల్ప దూర లాజిస్టిక్స్ కార్యకలాపాల్లో ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాల ఆపరేటర్లకు ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. ఈ మార్కెట్‌లో ఈవియేటర్‌ను పరిచయం చేయడంలో మోంత్రా ఎలక్ట్రిక్‌తో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉందన్నారు. శక్తివంతమైన పని తీరు, సేవలు, నమ్మకంపై మోంత్రా ఎలక్ట్రిక్ చూపుతున్న దృష్టితో లాభదాయకమైన కమర్షియల్ మొబిలిటీ వైపు మారుతున్న వినియోగదారులకు సమర్థంగా మద్దతు ఇవ్వగల స్థితిలో ఉన్నామన్నారు. ప్రత్యేకంగా 'మోంత్రా ఎలక్ట్రిక్ 'ఈవియేటర్'ను ప్రదర్శించారు. వాణిజ్య కార్యకలాపాల కోసం మొదటి నుంచే ప్రత్యేకంగా డిజైన్ చేసి అభివృద్ధి చేసిన ఈ ఎలక్ట్రిక్ ఎస్సీవీ, స్మాల్ కమర్షియల్ వాహన విభాగంలో భారత్‌లో తొలి 'ట్రూ ఈవీ'గా నిలిచింది. ఈవియేటర్ వాహనం 1.7 టన్నుల పేలోడ్ సామర్థ్యం, 10.3 అడుగుల డెక్ పొడవు, రోజువారీ లాజిస్టిక్స్, వ్యాపార అవసరాలను సులభంగా తీరుస్తున్న 170 కిలోమీటర్ల రియల్-వరల్డ్ రేంజ్ ను అందిస్తుంది. ఈ వాహనం అత్యాధునిక టెలీమ్యాటిక్స్ సాంకేతికతతో ఉంది. కనెక్టెడ్ 1ఎం యాప్ ఇంటిగ్రేషన్ ద్వారా రియల్‌టైమ్ డయాగ్నొస్టిక్స్‌ను అందిస్తుంది.

# అమృత్ 2.0 పనులు పరిశీలించిన ఎపియుఎఫ్ఐడిసి ఛైర్మన్







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోగల అమృత్ 2.0 పనులను పురోగతిని ఎ పి యు ఎఫ్ ఐ డి సి (ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, డైరెక్టర్లు డాక్టర్ పి. చందన శ్రవంతి, వి. మార్కండేయ బాబు లతో విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ ఇంఛార్జ్ పి. సత్యకుమారి ఆధ్వర్యంలో పరిశీలించారు. బుధవారం ఉదయం రామలింగేశ్వర నగర్, రాజీవ్ నగర్, కండ్రిక ప్రాంతాలన్ని అమృత్ 2.0 పథకం కింద జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు సుజనా చౌదరి గార్ల సూచనల మేరకు ఎ పి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ డైరెక్టర్లతో అమృత్ 2.0 పురోగతి పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో తూర్పు నియోజకవర్గంలో గల రామలింగేశ్వర నగర్ లో ఉన్న 20 ఎంఎల్‌డి ఎస్‌టిపిల ఆధునీకరణ, అమృత్ 2.0 ఇన్సెంటివ్ గ్రాంట్ లో భాగం గా రూ. 7.00 కోట్లలతో సెంట్రల్ నియోజకవర్గం పరిధి లో 63వ & 64వ డివిజన్‌లలో కండ్రికలోని కండ్రిక వద్ద రాజీవ్ నగర్ కట్టా రోడ్, రాధా నగర్ నుండి కండ్రిక (హెచ్ టి లైన్స్ రోడ్) (హెచ్ టి లైన్స్ రోడ్), యుడిఎ కాలనీ ప్రధాన రహదారి వరకు ఆర్సిసి డ్రెయిన్, కల్వర్టులు పరిశీలించి, కొన్ని సలహాలు సూచలను అధికారులకు చెప్పి, అమృత 2.0 పనులను గడువులోపు పూర్తి చెయ్యాలని అన్నారు. పశ్చిమ నియోజకవర్గం లో కూడా అమృత్ పనులను సత్వరమే మొదలు పెట్టాలని అన్నారు. ఈ పర్యటనలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేఖ, సిబ్బంది, ఎ పి యు ఎఫ్ ఐ డి సి సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి..

**జాతీయ రహదారులపై ప్రమాదాలను అరికట్టండి**

**రహదారులపై వేగ పరిమితుల సూచిక బోర్డులు ఏర్పాటు చేయండి...**

**ఓవర్ లోడింగ్ వాహనాలపై నిఘా పెట్టండి..**

**కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నప్పటికి జిల్లాలో రోడ్డు ప్రమాదాల మరణాలు ఘననీయంగా తగ్గుముఖం పట్టినప్పటికీ పూర్తి స్థాయిలో అరికట్టేలా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. స్థానిక కలెక్టరేట్లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన 87వ జాతీయ రహదారి భద్రత మసోత్సవాల సందర్భంగా జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో రోడ్డు భద్రత పై చేపట్టిన చర్యల కారణాంగా ప్రమాదాల సంఖ్య 1,105 ఉండగా, వీటిలో 873 మరణాలు సంభవించాయని, 967 మంది క్షతగాత్రులైయ్యారన్నారు. ఈ ఏడాది మరణాల సంఖ్య తగ్గుముఖం పట్టినప్పటికీ పూర్తి స్థాయిలో నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువ శాతం ప్రమాదాలు సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల మధ్య అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని నివేధికలు తెలియజేస్తున్నాయన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు మరణాలు అధికంగా ద్విచక్ర వాహనాల వల్లే జరుగుతున్నాయన్నారు. జాతీయ రహదారిలో ఎన్ హెచ్ 65 లో ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు. రహదారులపై వేగ పరిమితులను (స్పీడ్ లిమిట్స్) తెలిపే సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని గత సమావేశంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ పూర్తి స్థాయిలో ఆచరణలోకి తీసుకురాక పోవడం సరికాదన్నారు. ఓవర్ బోడ్ తో వెళుతున్న వాహనాలను నియంత్రించాలని, సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. తరచూ ప్రమాదాలు సంభవించే బ్లాక్ స్పాట్స్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పౌరులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేయడానికి కొత్త యాప్ ను తీసుకొస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ బైపాస్ పనులు పూర్తి అయ్యాయని తర్వలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి రాకపోకలు కొనసాగిస్తే నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయన్నారు. స్వచ్ఛంధ సంస్థల అధ్యయన నివేదికలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి రహదారి ప్రమాదాలు జరక్కుండా పటిష్ట కార్యాచరణ అవసరమన్నారు. ఎన్హెచ్-16పై 17 బ్లాక్ స్పాట్లు, ఎన్హెచ్-30పై 17, ఎన్హెచ్-65పై 49, ఎహెచ్-192పై 1, ఎహెచ్-236పై 3, ఎన్హెచ్-32పై 3, ఇతర రహదారులపై 49 మొత్తం 139 హాట్‌స్పాట్లను గుర్తించినందున, ఆయా ప్రాంతాల్లో ఒక్క ప్రమాదమూ జరక్కుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రాంతాల్లో నిర్వహించిన సంయుక్త తనిఖీల్లో వెలుగుచూసిన అంశాలపై దృష్టిపెట్టి మున్ముందు ప్రమాదాలు జరక్కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అపసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు వంటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్. అండర్పాసపై ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులపైనా దృష్టిపెట్టాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. సమావేశంలో డీసీపీ (ట్రాఫిక్) షేక్ షెరీన్ బేగం, ఎసిపిలు రామచంద్రరావు, వంశీ, డిటిసి ఎ మోహన్, ఎన్హెచ్ఎ పిడి విద్యాసాగర్, అర్డివో అర్ ప్రవీణ్, డిపిఓ లావణ్య, డిఎంఅండ్ హెచ్వో డా. ఎం సుహాసిని, పోలీస్, రవాణా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఉన్నారు.

# ఇచ్చిన హామీని నాలుగు రోజులలో నెరవేర్చిన ఎమ్మెల్యే



## ఎన్నో ఏండ్లుగా ఇబ్బంది పడుతున్న ప్రజలకు రహదారి సౌకర్యం ఏర్పాటు

## 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డుకు శంకుస్థాపన

**పామర్రు మేజర్ న్యూస్ :** ఈనెల 23వ తేదీన నిర్వహించిన ప్రగతి పథంలో మన పామర్రు కార్యక్రమంలో పామర్రు టౌన్ లోని 11,12 వార్డులకు చెందిన ప్రజలు రోడ్డు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆయన నాలుగు రోజులలో శంకుస్థాపన చేసిన చేస్తానని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా మూలమలుపులోని రోడ్డు సమస్యను పరిష్కరించారు. 10 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి హామీని నెరవేర్చారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే తమ సమస్యను చెప్పిన వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే కుమార్ రాజాకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా తాము రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇక్కట్ల పాలవుతున్న తరుణంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తమ రోడ్డుకు మోక్షం కలిగించారని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, తెలుగుదేశం పార్టీ పామర్రు టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, పామర్రు టౌన్ పార్టీ కార్యదర్శి మంతెన రామాంజనేయులు, సీనియర్ నాయకులు వీరంకి వెంకటేశ్వరరావు, బొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, లాజరస్, అనితారెడ్డి, పద్మ తదితరులతోపాటు అధికారులు, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన అందిస్తున్న కూటమి

**ప్రజాసమస్యల సత్వర పరిష్కారమే ప్రజదర్బారు లక్ష్యం : మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు**







**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజల కష్టాలు తీర్చడంతో పాటు ప్రజాసమస్యల సత్వర పరిష్కారమే ప్రజదర్బారు ప్రధాన లక్ష్యమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి తక్షణ పరిష్కారానికి అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు ఇచ్చారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్లస్థలాల క్రమబద్ధీకరణ, రైస్ కార్డులు, ఉపాధి, పెన్షన్లు, దివ్యంగుల సర్టిఫికెట్లు మంజూరు తదితరాలతో పాటు వివిధ రెవెన్యూ సేవలకు సంబంధించి అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ప్రజలు వ్యయప్రయాసల కోర్చి నిత్యం కార్యాలయాల చుట్టూ తిరగకుండా నియోజకవర్గ స్థాయితో పాటు ఎక్కడికక్కడ తమ సమస్యలు తెలియజేసే అవకాశాన్ని పీజీఆర్ఎస్ కార్యక్రమాలు కల్పిస్తున్నాయన్నారు. ఇప్పటికే మైలవరం నియోజకవర్గంలో పలు చోట్ల ఎన్నో వేదికలలో ప్రజాదర్బారు కార్యక్రమాలను నిర్వహించినట్లు వెల్లడించారు. జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన అందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అధికార యంత్రాంగాన్ని ప్రజల చెంతకు తెస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా చూడాలని అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే పీజీఆర్ఎస్‌తో పాటు స్థానిక సచివాలయాల దృష్టికీ తీసుకురావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** పాడి రైతులు పశు ఆరోగ్య శిభిరలను సద్వినియోగం చేసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో- ఆర్డినేటర్ డాక్టర్ డి. సుధారాణి పేర్కొన్నారు. కే వి కే ఘంటశాల, పశుసంవర్ధక శాఖ సహకారంతో మండల పరిధి లోని పాగోలు గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రంలో కేవీకే ఘంటశాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. డి. సుధారాణి మాట్లాడుతూ దూర ప్రాంతాల్లో ఉన్న వెటర్నరీ క్లినిక్స్ కు వెళ్లడం కష్టంగా ఉన్న రైతులకు ఇలాంటి శిబిరాలు ఎంత గానో ఉపయోగకరం అన్నారు. ఇలాంటి సేవలను రైతుల గడప వద్దకే తీసుకువచ్చినప్పుడు వారికి అవసరమైన సహాయం సులభంగా అందుతుందని ఆమె తెలిపారు. కె.వి..కె అందిస్తున్న సేవలు గురించి తెలియజేశారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డా. కె.సి. వెంకటరెడ్డి మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్న పశు భీమా పథకం, పశు కిసాన్ క్రెడిట్ కార్డ్, నాణ్యమైన పశుగ్రాసాల పంపిణి, వ్యాధి నిరోధక టీకాలు గురించి వివరించారు. చల్లపల్లి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. ఎం. నంద కిషోర్ రైతులతో మాట్లాడుతూ, ముఖ్యంగా గేదలు, ఆవులు, మేకలు, కోళ్లకు సంబంధించిన సంరక్షణ సమస్యలపై అవగాహన కల్పించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిబిరంలో పశువులు, దూడలు, మేకలు, గొర్రెలు, కోళ్లకు చికిత్సలు అందించారు. శిబిరం సందర్భంగా గుర్తించిన ప్రధాన సమస్యలు వంధ్యత్వం, గర్భధారణ నిర్ధారణ, పెద్ద పశువులకు డీవార్మింగ్, గొర్రెలు, మేకలకు డీవార్మింగ్, అలాగే కోళ్లకు టీకాలివ్వడం ఉన్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు అవసరమైన ఔషధాలు, మినరల్స్ పంపిణీ చేశారు. జె. యశ్వంత్ కుమార్, మత్స్య శాస్త్రవేత్త, కె.వి.కె, ఘంటశాల వారు పశు ఆరోగ్య శిబిరం నిర్వహణ వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 32 మంది రైతులు లబ్ది పొందారు.





## నిత్య నైవేద్య సేవకు శాశ్వత సహకారం

**యార్లగడ్డ వెంకట రాంబాబు స్వర్ణలత దంపతులు**

**హనుమాన్ జంక్షన్, జనవరి 28, మేజర్ న్యూస్ :** బాపులపాడు మండలం రంగయ్య అప్పారావుపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి యార్లగడ్డ వెంకట రాంబాబుస్వర్ణలత దంపతులు శాశ్వత కైంకర్య దాతలుగా ముందుకు వచ్చి భక్తుల మన్ననలు పొందుతున్నారు. స్వామివారికి నిత్యం సమర్పించే మహా నైవేద్యానికి ప్రతి నెలా 26 కేజీల బియ్యం, ఒక కేజీ పెసరపప్పును శాశ్వతంగా అందజేయనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి పరుచూరి సుకన్య తెలిపారు. ఈ సందర్భంగా పరుచూరి సుకన్య మాట్లాడుతూ, గతంలో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు యార్లగడ్డ వెంకట రాంబాబుస్వర్ణలత దంపతులు రూ. 1,21,116 (ఒక లక్ష ఇరవై ఒక్క వేల నూట పదహారు రూపాయలు) విరాళంగా అందజేశారని గుర్తు చేశారు. అదేవిధంగా స్వామివారి నిత్య పుష్పార్చనకు ప్రతి సంవత్సరం రూ. 6,000ను శాశ్వతంగా సమర్పిస్తున్నారని వెల్లడించారు. అలాగే వారి తండ్రి కీర్తిశేషులు యార్లగడ్డ నాగేశ్వరరావు స్వామివారి ఆలయంలో మూల విరాట్ విగ్రహాలను సమర్పించడం విశేషమని తెలిపారు. దాతల నిరంతర సహకారంతో స్వామివారికి నిత్య కైంకర్యాలతో పాటు పర్వదినాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. భక్తుల సహకారంతో దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుండటం ఆనందకరమని ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీకొండలమ్మ హుండీ ఆదాయం

## 49 రోజులకు రూ.22,34,097లు

**బంగారం 152 మి.గ్రా., వెండి 82 గ్రా., 31 డాలర్లు**



**గుడ్లవల్లేరు జనవరి 28 మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, వేమవరం గ్రామములో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీలను బుధవారం ఉదయం 9.00 గం.లకు వై. శిరీష, కార్యనిర్వహణాధికారిణి, శ్రీ భద్రాద్రి రామాలయం, మచిలీపట్నం వారి పర్యవేక్షణలో శ్రీ అమ్మ వారి దేవస్థాన చైర్మన్ ఈడే మోహన్, ధర్మకర్తల మండలి తూము రాజ్య లక్ష్మీ, ముంగం ఆంజనేయులు, మన్నెం వీర నాగేంద్రరావు, దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ సిబ్బంది సమక్షమున తెరిచి లెక్కించగా మొత్తం 49 రోజులకు గాను నోట్లు ద్వారా రూ. 20,07,695లు, చిల్లర ద్వారా రూ. 2,26,402లు వెరసి మొత్తం రూ. 22,34,097లు, అమ్మ వారికి బంగారం అక్షరాల 150 మిల్లీ గ్రాములు, వెండి 82 గ్రాములు, 31 ఖూ డాలర్స్ వచ్చియున్నది. సదరు హుండీ లెక్కింపు కార్యక్రమములో దేవస్థానం సిబ్బంది, మచిలీపట్నం, వుయ్యూరు సేవా సమితి వారు, వేమవరం గ్రామస్తులు, భక్తులు తదితరలు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999